Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 193 | Thusday : 10.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :193 | గురువారం 10 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4






## రిటైర్మెంట్ తర్వాత 'రాజకీయాలకు దూరంగా'

- "రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా
- ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.
- సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉంది
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

## మరింతగా భూ సేకరణ

- రెండేళ్లలో పలు సంస్థలకు పందేరం
- స్పేస్ పాలసీకి ఆమోదం
- మంత్రి మండలి నిర్ణయం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రైతాంగం నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ రాష్ట్రంలో భూ సేకరణ ప్రక్రియ మాత్రం ఆగడం లేదు. రానున్న రెండేళ్ల కాలంలో మరింతగా భూములను సేకరించి వివిధ సంస్థలకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ దిశలో పలు నిర్ణయాలను తీసుకున్నారు. రామాయపట్నం పోర్టు రెండోదశ, బిపిసిఎల్ పెట్రోలియం, రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ప్రాజెక్టు, ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటిగ్రేటెడ్ సోలార్‌సెల్ మాన్యుఫాక్చరింగ్ ప్రాజెక్టులతో పాటు వివిధ పారిశ్రామిక టౌన్‌షిప్ ప్రాజెక్టులకు రానున్న రెండేళ్లలో భూములు సేకరించి ఇవ్వాలన్న ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోద



ముద్ర వేసింది. భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు నెల్లూరు జిల్లాలో కందుకూరు, కావలిలో ఒక స్పెషల్ కలెక్టర్ యూనిట్, 5 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. మంత్రి వర్గంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారధి మీడియాకు వెల్లడించారు.

- మిగతా3లో

## మామిడి రైతులను ఆదుకోవడంలో విఫలం

- రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం
- పోలీసుల ఆంక్షలు, ఉద్రికత్తల నడుమ బంగారుపాళ్యం పర్యటన
- తోపులాట, గందరగోళం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, బంగారుపాళ్యం**

మామిడి రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. మామిడిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మామిడి రైతుల కష్టాలను తెలుసుకోవడానికి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం యార్డుకు బుధవారం ఆయన వచ్చారు. జగన్ పర్యటన ఆద్యంతం ఉద్రిక్తత, నిర్బంధాల నడుమ సాగింది. ఆయన షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి గత అనుభవాల దృష్ట్యా అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది. భద్రతా కారణాల పేరిట 500 మంది కంటే ఎక్కువమంది పార్టీ శ్రేణులు రావడానికి వీల్లేదంటూ ఎస్‌పి ఆంక్షలు విధించారు.,రోడ్డు షోకు అనుమతి ఇవ్వలేదు. - మిగతా3లో

## 'అక్రమ ఓటు'పై వేటు.. ఈసీ చర్యలపై వివాదం ఎందుకు?



- అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఈ జాబితా నుంచి తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ
- ఓటర్ల నమోదు నిబంధనలు-1960 ప్రకారం రూపొందించిన ఈ దరఖాస్తులోని అంశాలపై ఇప్పుడు వివాదం నడుస్తోంది



## చైనా మెగా డ్యామ్ నిర్మిస్తోంది

- వాటర్ బాంబ్ పేలనున్నది
- సైనిక ముప్పు కంటే ఇది పెద్ద సమస్య
- అరుణాచల్ సీఎం పెమా ఖండూ
- యార్లుంగ్ త్సాంగ్పో నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట ప్రాజెక్ట్‌ను చైనా నిర్మిస్తున్నది



## ఐఎస్ఎస్‌లో ఫుల్ బిజీగా శుభాన్షు శుక్లా!

- శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహం..!
- శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.
- తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు
- తాను చాలా బిజీగా ఉన్నా
- తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నా

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను సిట్ అధికారుల సీజ్
- ఈ క్రమంలో 2023 అక్టోబర్ నుండి మార్చి15 వరకు కాల్ డేటాను బయటకు తీసే ప్రయత్నం
- పలువురు బీఆర్ఎస్ నేతలతో, పోలీసు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపినట్టు సిట్ అనుమానం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ రాజకీయ ప్రకంపనలు రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను సిట్ అధికారులు సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో - మిగతా3లో

## మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోంది
- మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు
- డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తాం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. - మిగతా3లో





## ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

- బిహార్‌లో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన ప్రకటన
- అన్ని విభాగాల్లో, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ సేవల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోంది
- రాష్ట్రంలో ఎక్కువ మంది మహిళలు శ్రామిక శక్తిలోకి ప్రవేశించి పరిపాలనలో కీలక పాత్ర పోషించేలా చూడటం ఈ నిర్ణయం లక్ష్యం



## కమలంపై సంఘ్ ప్రభావం

- బీజేపీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కోసం పనిచేసిన వాళ్లను, ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవాళ్లు, కమిట్ మెంట్ తో పనిచేసిన వాళ్లకు మాత్రమే అవకాశాలు కల్పిస్తామని చెప్పకనే చెబుతుంది
- రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను కొంత పక్కన పెడుతున్నట్లే కనపడుతుంది
- దీంతో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల్లో కొంత అసంతృప్తులు పెరిగిపోతున్నాయి
- ఇక్కడ సామాజికవర్గాలను చూడకుండా కేవలం పార్టీకి నిబద్ధతతో పనిచేసిన వారికి మాత్రమే అవకాశం కల్పించారు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

భారతీయ జనతా పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక మైన నిర్ణయాలను తీసుకుంటుంది. బీజేపీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కోసం పనిచేసిన వాళ్లను, ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవాళ్లు, కమిట్ మెంట్ తో పనిచేసిన వాళ్లకు మాత్రమే అవకాశాలు కల్పిస్తామని చెప్పకనే చెబుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను కొంత పక్కన పెడుతున్నట్లే కనపడుతుంది. దీంతో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల్లో కొంత అసంతృప్తులు పెరిగిపోతున్నాయి. అయినా కేంద్రంలో అధికారంలో ఉండటంతో ప్రస్తుతానికి ఏమీ మాట్లాడేందుకు బయటకు రాకపోయినా వారు మాత్రం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలంగాణలో కేంద్ర మంత్రి పదవులు రెండు ఇచ్చారు. అందులో ఒకటి కిషన్ రెడ్డి కాగా, మరొకరు బండి సంజయ్. ఇద్దరూ పార్టీలో సీనియర్ నేతలు. పార్టీతో దశాబ్దకాలం అనుబంధం ఉన్న వారు. ఇక్కడ సామాజికవర్గాలను చూడకుండా కేవలం పార్టీకి నిబద్ధతతో పనిచేసిన వారికి మాత్రమే అవకాశం కల్పించారు. రాజ్యసభ స్థానాన్ని కూడా పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న కె. లక్ష్మణ్ కు కేటాయించారు. అంతే తప్ప మరొకరికి ఈ అవకాశం ఇవ్వలేదు. ఇక తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ అందరి ఆశలను తలకిందులు చేస్తూ పార్టీకి విధేయుడిగా ఉంటున్న కె.రామచంద్రరావును బీజేపీ అధ్యక్షుడిగా నియమించారు. - మిగతా3లో

## తారు రోడ్డుకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 09:**
రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పలమనేరు జాతీయ రహదారి నుంచి కుప్పం నియోజకవర్గంలోని రాళ్ళ బుదుగురు గ్రామం మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు సుమారు 9.5 కిలోమీటర్లు, రూ. 4.5 కోట్ల వ్యయంతో తారు రోడ్డుకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కెఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాల పంపిణీ

## ప్రజల చెంతకు నాయకులు



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 09:**
టీడీపీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం వరదయ్య పాలెం మండలంలో ప్రారంభమైంది. టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, వరదయ్యపాలెం టీడీపీ మండల అధ్యక్షులు యుగంధర్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి నిర్మల్, బూత్ ఇంచార్జి సుదర్శనం రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఇందిరానగర్ కాలనీలో ఇంటింటికి కర పత్రాలు పంచిపెట్టారు. ఇందులో భాగంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రజల అభిప్రాయాల ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తొలిరోజు గ్రామములో వెళ్లిన నాయకుల దృష్టికి స్థానిక సమస్యలు బహిర్గతమయ్యాయి. గ్రామస్థులు పారిశుద్ధ్యం లోపం, మంచినీటి సరఫరాలో అంతరాయం, రోడ్ల దుస్థితి, బుట్టలు అల్లే వారి చేతివృత్తుల సమస్యలను నాయకులు ముందు ంచారు. ప్రజలు తమ సమస్యలను తెరపైకి తీసుకురావడానికి ఈ అవకాశాన్ని సద్వి నియో గం చేసుకుంటున్నారు. నాయకులు వెంటనే స్పందించి సంబంధిత శాఖలకు సమాచారం చేరవేసి, సమస్యలు పరిష్కారం కొఱకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక నాయకులు ప్రజల అభ్యర్థనలు ప్రభుత్వానికి తెలియ జేస్తామని,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు కేవలం ఒక కార్యక్రమం కాదు,ప్రతి ఇంటిసమస్య పరిష్కారానికి ప్రభుత్వపు సంకల్పాన్ని ప్రతిబింబించే ఒక చైతన్యయాత్ర" అని వారు తెలిపారు. ఈ విధంగా "ఇంటింటికి సుపరిపాలన" తొలి దశ నుండే ప్రజల భాగస్వామ్యం, సమస్యల గుర్తింపు, పరిష్కారం కొఱకు సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల నాయ కులు,మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ఉన్న ప్రాంతాలలో

## అలజడిని సృష్టించేందుకే జగన్ పర్యటనలు

మామిడి రైతులకు ఒరిగిందేమీ లేదు

ఏపీ సీఎం చంద్రబాబు పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ఫోటో జర్నలిస్ట్ పై దాడిని ఖండించి తెలుగు తమ్ముళ్లు,




**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
చిత్తూరుపార్లమెంటుసభ్యులు దగ్గ మళ్ళ ప్రసాదరావు చిత్తూరుజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో మీడియాతో మాట్లాడుతూ మాజీసీఎం జగన్మోహన్ రెడ్డి రైతుల పరామర్శ యాత్రకు వచ్చారు. ఆయన ఏ సందర్భముగా ఎందుకు పరామర్శ యాత్రకువస్తారో రాష్ట్రప్రజలకు అర్థమైంది. దాదాపు 80 శాతం మామిడి పంట అమ్ముడు పోయింది.ప్రస్తుత ముఖ్య మంత్రి మామిడి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వలేదని జగన్ ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఏడాది మామిడి పంట మూడింతలు పెరిగింది.దీనిని మేము ముందుగానే గ్రహించి సీఎం దృష్టికి తీసుకెళ్లాం.సీఎం ఫ్యాక్టరీ యజమాలతో సంప్రదింపులు జరిపారు.ఏ మేరకు పంటను కొనుగో లు చేయగలుగుతారనిపై ఒక అంచనాకు వచ్చాం. దీంతో రైతులను నష్టపోకుండా కిలో మామిడి కాయలకు 12 రూపాయలు ధర ప్రకటించాం.. అందులో ఫ్యాక్టరీ ఓనర్లు 8 రూపా యలు చెల్లిస్తే రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రూపాయలు చెల్లిస్తుంది. కొంతమంది రైతుల్లో అపో హాతో భయపడి తక్కువ ధరకే తమపంట అమ్ముకున్నారు. చిత్తూరు జిల్లాలో చాలావరకు ఫ్యాక్ట రీలు వైఎస్సార్సీపీ నేతల చెప్పు చేతుల్లో ఉన్నాయి.వారు నిర్దేశించిన రేటుకే మామిడి కాయలు కొనుగోలు చేసే విధంగా ప్లాన్ చేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ఇవేవీ తెలియకుండా పరామర్శ పేరుతో ఇక్కడికి రావడం హాస్యాస్పదం. ఇరాన్ ఇరాక్ మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో మామిడి పంట ఎక్స్పోర్ట్ ఆగింది.ఇదే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి ఇతర దేశాలకుఎగుమతి చేసేందుకు కేంద్ర మంత్రితో సంప్రదింపులు జరిపాం.రాష్ట్ర ప్రభు త్వం మామిడి రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది.మాజీ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ప్రజలే గుణపాఠం చెప్తారు. ప్రజాస్వామ్య విలువ లను కాలరాస్తూ.. ఫోటో జర్నలిస్టుపై జరిగిన దాడిని తమ తీవ్రంగాఖండిస్తున్నాం.చట్ట వ్యతి రేకంగా నడుచుకున్న వారిపై చర్యలు తప్పవు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత,టీడీపీ పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పార్టీ నేతలు సురేంద్ర కుమార్, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేకార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 06:**
కుప్పంమునిసిపాలిటీ 166 బూత్ పరిధిలో ప్రభుత్వం విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు వెళుతూ ప్రజల సమస్యల ను విచారిస్తూ,సంవత్సర కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు.ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఇంటింటి సర్వేకి పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రవి,సోము, గోపీనాథ్ ,డాక్టర్ సుధీర్,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మరో మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ-వీఆర్వీ పరిశ్రమ
## ఖతార్ ఎయిర్ లిక్విడ్ సంస్థకు ఉత్పత్తుల ఎగుమతి





**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
శ్రీసిటీలోని క్రయోజెనిక్ ట్యాంకుల తయారీ అగ్రగామి సంస్థ యు ఎస్ఏ చార్ట్ ఇండ స్ట్రీస్‌కు చెందిన వీఆర్వీ ఆసియా పస ఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, ఖతార్‌లోని ఎయిర్ లిక్విడ్ సంస్థకు అధిక సామర్థ్యం కలిగిన (సూపర్-సైజ్డ్) లిక్విడ్ నైట్రోజన్ స్టోరేజ్ ట్యాంక్‌ను ఎగుమతి చేయడం, ద్వారా మరో ప్రధాన మైలురాయిని అధిగ మించింది. ఎయిర్ లిక్విడ్ ప్రపం చంలోని ప్రముఖ పారిశ్రామిక వాయువుల తయా రీ సేవల సంస్థ. ఇది 75 కంటే ఎక్కువ దేశాలలో ఆరోగ్య సంరక్షణ, ఏరోస్పేస్ రంగాల పరిశ్రమలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో ప్రసిద్ధి చెందింది. ప్రస్తు తంఎగుమతి చేస్తున్న 47 మీటర్లపొడవు, 6 మీటర్ల వ్యాసం,214 టన్నుల బరువు కలిగిన భారీక్రయోజెనిక్ ట్యాం క్, యుఆర్‌యు అధునాతన ఇంజనీరింగ్ సామర్థ్యాలకు ప్రతీకగా నిలుస్తుంది. మంగళవా రం ఇందుకు సంబందించిన మొదటి ఎగుమతి ట్యాంకు ను192-చక్రాల మల్టీ-యాక్సిల్ వాహనం ద్వారా కృష్ణపట్నం పోర్టుకు తర లించారు. ఈ సరఫరా ద్వారా అంతరిక్ష రంగం అవసరాలకు అనుగుణంగా భారీ క్రయోజెనిక్ నిల్వ ట్యాంకుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు వీఆర్వీకి దక్కింది.ఆత్మనిర్భర్, 'మేక్ ఇన్ ఇండియా' చొరవ మేరకు నిబ ద్ధత, కృషితో కీలక రంగంలో ఎగుమతులు చేపట్టి మరో మైలురాయిని అధిగమించిన వీఆర్వీ సంస్థను ప్రశంసిస్తూ, వీఆర్వీ యాజ మాన్యానికి సిబ్బందికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో అభినందనలు తెలిపారు. శ్రీసిటీలో ప్రవేశించిన మొట్టమొదటి సంస్థ వీఆర్వీ అని, దిగుమతులకు ప్రత్యామ్నాయంగా ఎగుమతులు చేపడు తూ ప్రపంచ సరఫరా గొలుసుకు దోహదపడుతున్న వీఆ ర్వీ పనితీరు స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. భారతదేశం లో దాదాపు 17 సంవత్సరాలుగా నాణ్యత,నూతన ఆవి ష్కరణ లతో యుఆర్ యుసంస్థ, ఇస్రో యూఎస్ఏ లోని ఒక ప్రైవేట్ ఏరోస్పేస్ సంస్థతో సహా ప్రముఖ సంస్థలకు విశ్వ సనీయ భాగస్వామిగా మారింది. వివిధ ద్రవ వాయువుల నిల్వ, పంపి ణీ, బాష్పీ భవనం కోసం ఉత్పత్తుల రూపకల్పన తయారీలో ప్రత్యేకత కలిగిన వి.ఆర్.వి, క్రయోజెనిక్ సాంకేతికతను మరింత అభి వృద్ధి చేయడం కోసం కృషి చేస్తోంది. కోవి డ్-19 సంక్షోభ సమయంలో కీలక పాత్ర పోషించి దేశవ్యాప్తంగా వైద్య ఆక్సిజన్ సిలిండర్లు, నిల్వ ట్యాంకులను వి.ఆర్. విసర ఫరా చేసింది. శ్రీసిటీ విరాళంగా తిరుపతి స్విమ్స్, బర్డ్, రుయా హాస్పిటల్స్‌తో సహా తిరుపతి, నెల్లూరు జిల్లాలలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అందచేసిన ఆక్సిజన్ నిల్వ ట్యాంకుల ను సకాలంలో సరఫరా చేసి వీఆర్వీ ఎంతో సహకరించింది.

## కార్మికులు రైతులు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా
## దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వరదయ్యపాలెంలో సమ్మె జయప్రదం

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 09:**
ఏఐటీయూసీ. సిఐటియు. ఐఎఫ్‌టియు. ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో ప్రదర్శన ఆందోళన చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ఏఐటి యుసి జిల్లా నాయకులు ఆంభాకం చిన్ని రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్మికులకు సంబంధిం చిన నాలుగు చట్టాలను రద్దు చేయాలని. స్కీం వర్కర్లను ఉద్యో గస్తులుగా కార్మికులకు గుర్తించాలని. అప్రెంటిస్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని.స్కీం వర్కర్లుగా ఉన్న అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనంపథకం వారు గ్రీన్ అంబాసిడర్ పంచా యతీ కార్మికులు ప్రభుత్వం ప్రకటిం చిన సంక్షేమ పథకాలు అన్ని వారికి అమలు చేయాలని చిన్నిరాజ్ డిమాండ్ చేశా రు.ఐ ఎఫ్‌టియు నాయకులు బుర్ర కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరఇవ్వాలని అన్ని రంగాల్లో కార్మికులకు ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను మానుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు సత్యవేడు నియోజకవర్గం నాయకులు అరుణాచలం మాట్లాడుతూ కార్మికులు స్వాతంత్రానికి ముందు




స్వతంత్ర అనంతరం అనేక త్యాగాలు చేసి తీసుకొచ్చినటు వంటి కార్మిక చట్టాలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నా యని సంఘం పెట్టుకోవడం పిఎఫ్ ఈఎస్ఐ కనీస వేత నాలు ఇలాంటి డిమాండ్లను అడగడానికి కూడా కార్మికులకు హక్కులేకుండా చేస్తున్నారని దీనికి వ్యతిరే కంగానే బుధవారం రోజు దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘా లు ఈ సమ్మెకు పూనుకున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇలాంటి విధానాలను మానుకోవాలని ఆయన డిమా ండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు ( సిఐటి యు )శాంతి మాట్లా డుతూ స్కీం వర్కర్లకు పని భద్రత కల్పిం చాలని సుప్రీంకోర్టుతీర్పు ప్రకారం 26,000 జీతాలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఏఐటియుసి సత్యవేడు నియోజకవ ర్గం చంద్ర మాట్లాడుతూ అంగన్వాడిపాఠశాల శుభ్రం చేసే సేపట్లో గ్రీన్ అంబాసిడర్ పంచాయతీ కార్మికులకు ఇస్తున్నది అరాకుర జీతాలు అయినా సమయానికి ఇవ్వడంలేదని నెల నెల వాళ్ళకి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో సిపిఐసీనియర్ నాయకులు దొడ్డి సిద్దలయ్య పొన్నేరి బాల గురునాథం కృష్ణమూర్తి, ఐఎఫ్‌టియు నాయకులు అంక య్య అంబేద్కర్ సంఘ నాయకులు శంకరయ్య రైతు సంఘం నాయకులు ధనుంజయులు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎతు ్తన పాల్గొన్నారు.

## ప్రజా రంజక పాలన చంద్రబాబుకే సాధ్యం



**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
వరదయ్యపాలెం మండలం ఇందిరానగర్ గ్రామంలో ఓ ప్రయివేట్ కల్యాణ మండపంలో సుపరిపాలనలో తొలి అడు గు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షులు పి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సుపరి పాలన తొలిఅడుగు కార్యక్రమానికి టీడీపీ ప్రోగ్రాంకో ఆర్డినే టర్ కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృది పై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని వ్యాఖ్యానించారు. సుప రిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లిప్రజలకు ఏడాది సుపరిపాలన తొలిఅడుగు కరపత్రాలను పంపిణీచేస్తూ రాష్ట్రంలోనూ, నియో జకవర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మా ట్లాడారు. అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పను ల పై ఆరా తీశారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ముందు కు తీసుకెళ్లే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమనిఆయన అన్నా రు. ఒకేసారి 4 వేల పెన్షన్ పెంచడం, ఉచితంగా గ్యాస్ సిలిం దర్లు, ఒకేసారి 67లక్షల మందికి 13 వేలు తల్లికివందనం ఇవ్వడం జరిగింద న్నారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవపథకం అమలు అవుతుందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగు తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమం దికి తల్లికి వందనం ఇవ్వడం జరిగిం దన్నారు. సత్యవేడు నియోజవర్గలో విద్య, వైద్యం, ఉపాధి, నీటిప్రాజెక్టులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిం దని, వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజ వర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

# ఆ రోడ్డుకు విముక్తి కలిపించిన హైడ్రా



**హైదరాబాద్ :** దారికి అడ్డుగా ఉన్న ఓ పెద్ద గోడ వేలాది ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఆ గోడ వల్ల వేల మంది ప్రజలు నిత్యం 5 కిలోమీటర్లు ఎక్కువ ప్రయాణించిన పరిస్థితి నెలకొంది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్ రోడ్డు మీదుగా ప్రగతినగర్ కు చేరుకునేందుకు ప్రజలు నానా తంటాలు పడేవారు. మరి కొంత మంది తమది గేటెడ్ కమ్యూనిటీ తమ కాలనీలో నుంచి రాకపోకలు బంద్ అని అడ్డుగోడలు కట్టేవారు ఉన్నారు. ఇదంతా మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట, బాచుపల్లి గ్రామాల మధ్య నెలకొన్న వివాదం. దాదాపు 25,000 మంది ప్రజల రాకపోకలకు అడ్డంకిగా ఉన్న గోడను హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఇటీవల కూల్చివేసింది. ఈ సంఘటన మల్లంపేట్ నుంచి బాచుపల్లి క్రాస్ రోడ్స్ ద్వారా ప్రగతి నగర్‌కు వెళ్ళే మార్గంలో జరిగింది. ఈ మార్గం సాధారణంగా 3 కిలోమీటర్ల దూరంలో ఉండగా.. ప్రణీత్ ఏపీఆర్ ప్రణవ్ అంటీలియా' అనే రియల్ ఎస్టేట్ సంస్థ నిర్మించిన గోడ కారణంగా ఈ దూరం 8 కిలోమీటర్లకు పెరిగింది. ఈ గోడ వల్ల చాలా రోజుల నుంచి పది కాలనీల నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మల్లంపేట్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేసి, ఈ గోడను తొలగిస్తే 40 నుంచి 60 అడుగుల వెడెల్పు గల రహదారి మళ్లీ ఉపయోగంలోకి వస్తుందని విన్నవించారు. హైడ్రా అధికారులు ఈ ఫిర్యాదును పరిశీలించి, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌యూడీఏ) ఆమోదించిన లేఅవుట్ ప్రకారం ఈ ప్రాంతం గేటెడ్ కమ్యూనిటీ కాదని గుర్తించారు. హెచ్ఎండీఏ నిబంధన 7 ప్రకారం, రహదారులను అడ్డుకునేలా గోడలు నిర్మించకూడదని స్పష్టంగా ఉంది. దీంతో హైడ్రా ఈ గోడను కూల్చివేసి, రహదారిని పునరుద్ధరించింది. ఈ మూడు రోజులు జాగ్రత్త. దీని ఫలితంగా, బాచుపల్లి–మల్లంపేట్ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ వద్ద ఇటీవల తెరిచిన ఎగ్జిట్ వద్ద హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ చర్యను పర్యవేక్షించారు. కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని హెచ్చరించారు. ఈ గోడను కూల్చివేయడం వల్ల దాదాపు 25,000 మందికి పైగా ప్రయోజనం చేకూర్చింది బుద్ధ భవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రాకు రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై 49 ఫిర్యాదులు అందాయి. గాజులరామారం, చెంగిచెర్ల, కొత్తగూడ వంటి ప్రాంతాల నుంచి కూడా ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయి. హైడ్రాకు ఈ ఫిర్యాదులను పరిశీలించి, చట్టవిరుద్ధ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. ఈ చర్యలు ప్రజల రాకపోకలను సులభతరం చేయడమే కాక, పటిష్టమైన పట్టణాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి

**ట్రెండింగ్ లో బతుకమ్మ చెరువు...**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత తేడా స్పష్టంగా కనపడుతోందని అంటున్నారు నెటిజన్లు. దీనికి తాజా ఉదాహరణగా బతుకమ్మ కుంటను చూపిస్తున్నారు. ఇది కళ్లముందు కనపడుతున్న మార్పు అని అంటున్నారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట ప్రాంతంలో ఉన్న బతుకమ్మ కుంటను ఆక్రమణల చెరనుంచి కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్(హైడ్రా) సాధించిన విజయాల్లో ఇది కూడా ఒకటి. బతుకమ్మ కుంటను కబ్జా కోరల్లోనుంచి రక్షించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు హైడ్రాకు సంబంధిత పత్రాలు అందజేయడంతో తొలి అడుగు పడింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా ఈ కుంటను పరిశీలించి పునరుద్ధరణకు ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది ఈ కుంట స్థలం తమది అంటూ హైకోర్టుని ఆశ్రయించినా తుది తీర్పు హైడ్రాకు అనుకూలంగా వచ్చింది. దీంతో నేడు ఇది కొత్తరూపు సంతరించుకుంది. కబ్జా కోరల్లో ఎలా ఉండేది. హైడ్రాకు ముందు బతుకమ్మ కుంట చెరువు సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టింది. మొదటి రెండు ఫోటోలు హైడ్రా సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టడానికి ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో తీసిన బతుకమ్మ కుంట చిత్రాలు అప్పుడు 20 ఎకరాలు.. దాదాపు 20 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో బతుకమ్మ కుంటగా ఉండేది. క్రమంగా కబ్జాల బారిన పడి అసలు కుంటే కనుమరుగైపోయింది. ప్రస్తుతం ఇందులో కేవలం 6 ఎకరాలు మాత్రమే మిగిలుంది. దాన్ని కూడా కబ్జా చేయాలని చూశారు కొంతమంది. హైడ్రా చొరవతో దానికి బ్రేక్ పడింది. చెరువుని పునరుద్ధరించి అక్కడ పరిసరాల్ని పరిశుభ్రం చేశారు. దీంతో ఇప్పుడు బతుకమ్మ కుంట అందర్నీ ఆకట్టుకుంటోంది. గతంలో బతుకమ్మ కుంట ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉంది.. అని పోలుస్తూ ఫొటోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నారు. బతుకమ్మ కుంటను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోయి ఉంటే, ఈపాటికే అది పూర్తిగా కనుమరుగై పోయి ఉండేదని అంటున్నారు. అసలు బతుకమ్మ కుంట అనే జలవనరు కాలగర్భంలో కలసిపోయేదని, అది ఒక ప్రాంతం పేరుగా మాత్రమే మిగిలిపోయేదని చెబుతున్నారు. హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట చెరువును పునరుద్ధరించిన హైడ్రా మరియు రేవంత్ రెడ్డి గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు! మీ కృషితో మా సంప్రదాయ సంబరం మళ్లీ జీవం పోసుకుంది. సీఎం రేవంత్ చొరవ.. తెలంగాణలో 9 ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ ఆక్రమణల తొలగింపుకి సిద్ధపడలేదు. పైగా బీఆర్ఎస్ నేతల ప్రోద్బలంతోనే కొన్నిచోట్ల ఆక్రమణలు జరిగాయనే ఆరోపణలున్నాయి. ఈ ఆక్రమణలతో హైదరాబాద్ నగరం ముంపుబారిన పడుతోంది. ఏ చిన్న వర్షం వచ్చినా నగరంలో నీరు నిలబడుతోంది. నాళాలు, కుంటలు ఆక్రమించడంతో వర్షపునీరు పోయే దారిలేక రోడ్లు మునిగిపోయేవి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఆక్రమణల తొలగింపుపై సీరియస్ గా దృష్టిపెట్టారు. విమర్శలు వస్తున్నా ఆయన ముందుకే వెళ్లడానికి నిర్ణయించారు. ఆ ఫలితాలు ఇప్పుడు కళ్లముందు కనపడుతున్నాయి. దీనితోపాటు మూసీ ప్రాజెక్ట్ కూడా పట్టాలెక్కితే హైదరాబాద్ రూపు రేఖలు సమూలంగా మారడం ఖాయం అంటున్నారు

# మామిడి రైతులను ఆదుకోవడంలో విఫలం

-మొదటిపేజీ తరువాయి



అయితే, ఉమ్మడి చిత్తూరు జిల్లాతోపాటు, కడప జిల్లాలోని పార్టీ నాయకులూ ప్రతి మండలం నుంచి 15 నుంచి 20 కారుల్లోనూ, ద్విచక్ర వాహనాల్లోనూ భారీగా తరలి వచ్చారు. వారితో కలిసి కొత్తపల్లి నుంచి మార్కెట్ యార్డు వరకూ పెద్ద సంఖ్యలో వాహనాలతో జగన్ రోడ్డు షో నిర్వహించారు. బెంగళూరు నుంచి అరగొండ ఫ్లైఓవర్ వద్దకు 30 మందికే పోలీసులు అనుమతి ఇవ్వగా వందలాది మంది దూసుకొచ్చారు. దీంతో, తోపులాట జరిగింది. అనుమతి ఇచ్చిన సంఖ్య కంటే అదనంగా వచ్చిన వారిని జగన్ రాక ముందే పోలీసులు అడ్డుకొని తిప్పి పంపేశారు. ఎన్ని ఆంక్షలు విధించినా కార్యకర్తలు, అభిమానులు అడ్డదారుల్లో మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. ఒకానొక దశలో మార్కెట్ యార్డులోకి అనుమతి లేదంటూ పోలీసులు నిరాకరించడంతో వందల సంఖ్యలో గేట్లు తోసుకుని రావడంతో ఉద్రిక్తత నెలకొంది. ఆంక్షలు ఉల్లంఘించి కార్యకర్తలు భారీగా తరలి రావడంతో పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జ్ చేశారు. ఆ క్రమంలో కాన్వారు నుంచి చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి విజయానందరెడ్డి జారిపడిపోవడంతో స్వల్పంగా గాయపడ్డారు. మార్కెట్ యార్డులోకి జగన్ చేరుకొనేసరికి పరిసరాలు గందరగోళంగా మారడంతో ఆయన కొద్దిమంది రైతులతో స్వల్పంగా మాట్లాడారు. అనంతరం మార్కెట్ యార్డులో మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో కిలో మామిడిని రూ.29కు కొన్నామన్నారు. కర్ణాటకలో కిలో రూ.16కు కొనుగోలు చేస్తుంటే, టిడిపి కూటమి ప్రభుత్వం రూ.12కు కూడా కొనడం లేదన్నారు. చిత్తూరు జిల్లాలో రెండు రూపాయల నుంచి నాలుగు రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతుల పట్ల కనికరం లేకుండా ప్రభుత్వం మామిడి గుజ్జు పరిశ్రమలకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. రైతులకు పెట్టుబడి సాయం అందలేదని, వారి తరఫున తమ పార్టీ పోరాడుతుందని తెలిపారు. 'అన్నదాతా సుఖీభవ'లోనూ ఎన్నో మెలికలు పెడుతున్నారన్నారు. తాను వస్తున్నానని అభిమానులు వస్తుంటే పోలీసులు ఓవరాక్షన్ చేస్తూ ఆంక్షలు పెట్టడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పర్యటనలో ఆంక్షలు విధించడంపై ఎస్పి మణికంఠతో జగన్ వాగ్వాదానికి దిగారు. కాగా, మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో ఈ సమస్యను జగన్ దృష్టికి తీసుకెళ్లడానికి కొంతమంది రైతులు ఆయన వచ్చే దారిలో రోడ్డుపై మామిడి కాయలు పోసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ వెంట ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నాయకులు ద్వారకనాథరెడ్డి, పూతలపట్టు సమన్వయకర్త సునీల్ కుమార్, జడ్‌పి మాజీ చైర్మన్ కుమార్ రాజా, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి ఉన్నారు



**ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి**

బంగారుపాళ్యం మార్కెట్ యార్డులోకి వెళ్లనీయకుండా పోలీసులు ఆంక్షలు విధించడంపై వైసిపి కార్యకర్తలు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మార్కెట్ యార్డులోని మామిడికాయలను తొక్కి ధ్వంసం చేశారు. ఈ ఘటనను చిత్రీకరిస్తున్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శివపై కొంతమంది దాడి చేయడంతో మరింత గందరగోళం నెలకొంది. ఫొటోగ్రాఫర్‌పై దాడిని పూతలపట్టు ఎంఎల్ఎ కలికిరి మురళీమోహన్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు జయరాజ్ ఖండించారు. బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న శివను మురళీమోహన్ పరామర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

-మొదటిపేజీ తరువాయి

ప్రభాకర్ రావు డేటా కీలకంగా మారనుంది. వీటి నుంచి డేటాను సేకరించి పనిలో అధికారులు ఉన్నారు. వివరాల ప్రకారం.. ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను సిట్ అధికారులు సీజ్ చేశారు. అనంతరం, ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌కి సిట్ అధికారులు పంపించారు. ఈ క్రమంలో 2023 అక్టోబర్ నుండి మార్చి15 వరకు కాల్ డేటాను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ప్రభాకర్ రావు.. పలువురు బీఆర్ఎస్ నేతలతో, పోలీసు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపినట్టు సిట్ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఇక, ఇప్పటికే నిందితులు, బాధితుల స్టేట్మెంట్ ఆధారంగా సిట్ అధికారులు ప్రభాకర్ రావును విచారిస్తున్నారు. రేపు మరోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు రానున్నారు. 2023 నవంబర్ 15 నుండి 30 వరకు అందిన సర్వీసు ప్రొవైడర్ డేటాలో 618 ఫోన్ నెంబర్లను సిట్ గుర్తించినట్టు తెలుస్తోంది. మరోవైపు.. ధ్వంసమైన హార్డ్ డిస్కులలో ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన డేటా ఉన్నట్టు సమాచారం. దీంతో, సిట్ అధికారులు.. హార్డ్ డిస్కులపైన ఆశలు పెట్టుకున్నారు. డేటా రిట్రైవ్, హార్డ్ డిస్కులోని రహస్యాలపై సిట్ ఆరా తీస్తోంది.

## తెలంగాణలో రెండురోజులు వానలు

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

# మరింతగా భూ సేకరణ

-మొదటిపేజీ తరువాయి



అమరావతిలో భూ కేటాయింపుల సమీక్ష అమరావతిలో భూమి కేటాయింపు నిబంధనలు –2017, భూమి కేటాయిం పు నియంత్రణలు2017 ప్రకారం సిఆర్‌డిఎ ప్రాంతంలో వివిధ సంస్థలకు భూమి కేటాయింపులను సమీక్షించే ప్రతిపాదనకు మంత్రి మండలి గ్రీన్‌సిగల్ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే ఆరు కేంద్రప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిన 34.59 ఎకరాలను 33.39 ఎకరాలకు కుదించడం, నిర్మాణాలకు ముందుకు రాని గెయిల్, అంబికా సంస్థలకు కేటాయించిన భూములను రద్దు చేసేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపినట్లు ఆయన చెప్పారు. అమరావతి నేలపాడులో నిర్మాణంలో ఉన్న శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో పాటు ఆల్‌ఇండియా సర్వీసెస్ అధికారుల నివాస సముదాయాల పనులు వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు, దీనికోసం రూ.524.70 కోట్ల నిధులు మంజూరుకు ఆమోదం చెప్పినట్లు మంత్రి తెలిపారు. రాజధాని నగరానికి అవసరమైన భూములను సిఆర్‌డిఎ సేకరించడంతో జీవనోపాధికోల్పోయిన 1575 కుటుంబాలను ప్రత్యేక కేసుగా పరిగణిస్తూ పింఛన్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. కుప్పం విమానాశ్రయానికి వయబిలిటి గ్యాఫ్ ఫండింగ్ సపోర్టుతోపాటు దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధికి నిధుల కోసం రూ.వెయ్యి కోట్లను హడ్కో నుంచి రుణం తీసుకునేందుకు మంత్రి మండలి గ్రీన్ సిగల్ ఇచ్చింది.

ఎపి బల్క్‌డ్రగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు 2001 ఎకరాల బదలాయింపు

అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో ఎపిఐఐసి ప్రతిపాదించిన బల్క్ డ్రగ్ పార్క్ సరిహద్దును మార్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఎఎంఎన్ఎస్ఐ ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు కేటాయించిన భూముల తరలింపుకు పరిహారంగా అదనంగా 790 ఎకరాల భూములను సేకరించడంతో పాటు మొత్తం 2001.80 ఎకరాల భూములను ఎపి బల్క్‌డ్రగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు బదిలీ చేయాలన్న ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది.

**ఇవి కాక..**

**రాష్ట్ర ప్రభుత్వం 2025–30 కాలానికి స్పేస్ రంగ అభివృద్ధి కోసం రూపొందించిన ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0కు పరిశ్రమలు, వాణిజ్యశాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం.**

**ఎపి మార్క్‌ఫెడ్ కు ఇప్పటికే పొందిన రూ.6,700 కోట్ల రుణంతో పాటు వెయ్యి కోట్ల అదనపు రుణాన్ని మంజూరు చేసేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుంచి క్రెడిట్ పొందేందుకు ప్రభుత్వ హామీ పొడిగింపు.**

**కోకో రైతులకు మద్దతు ధరగా కిలోకు రూ.50ల చొప్పున రూ.14,884 కోట్లు మంజూరుతోపాటు ప్రస్తుత సీజన్‌లో నిర్ధేశించి అమ్ముడు పోని 2976.76 మెట్రిక్ టన్నుల కోకో గింజల టన్నులను ప్రామాణిక ఆపరేటింగ్ విధానంతో సేకరించాలని నిర్ణయం.**

**ప్రస్తుత సీజన్‌లో 6.50లక్షల టన్నుల తోతాపూరి మామిడిని సేకరించాలని నిర్ణయం. ఎస్ఓపి ప్రకారం కిలోకు రూ.4ల చొప్పున ప్రభుత్వ మద్దతు ధరగా మొత్తం రూ.260కోట్లను మంజూరు.**

**అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్‌కు ప్రభుత్వ కంపెని ఏర్పాటు**

**ఎపి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం –1988లోని సెక్షన్ 23కి సవరణ , 73వ సెక్షన్‌కు సవరణను కలిపి ది ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (అమెండ్‌మెంట్) బిల్లు –2025 .**

**ఎపి మోటారు వాహనాల పన్ను చట్టం –1963 ఐదవ షెడ్యూల్‌లోని క్రమసంఖ్య 1,2,3ని సవరిస్తూ ఎపి మోటారు వాహనాల పన్ను (సవరణ) బిల్లు 2025 స్థానంలో ఆర్డినెన్స్.**

**రాజధానిలో రెండో విడత భూ సేకరణ విషయం మంత్రి వర్గ ఉపసంఘం ప్రజల్లో అవగాహన కల్పించిన అనంతరం సిఎం తుది నిర్ణయం.**

## మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కమలంపై సంఘ్ ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

### ఆంధ్రజ్యోతి సీనియర్ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ పై

## దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి




**బంగారుపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
చిత్తూరు వైసిపి అధినేత వైయస్ జగన్మో హన్ రెడ్డి బంగారుపాలెం పర్యటనలో భాగంగా ఫోటోల చిత్రీకరణ నిమిత్తం విధి నిర్వహణలో ఉన్న చిత్తూరునగర ఆంధ్ర జ్యోతి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ శివకు మార్ పై దాడి చేసినవారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఎపిడబ్ల్యూజేఎఫ్ ) రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, జిల్లా అధ్యక్షుడు బీ ప్రకాష్ డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్ పై దాడిని నిరసిస్తూ ఏపీడ బ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు బుధవారం సాయంత్రం చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుటనిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బంగారు పాలెం మామిడికాయల మార్కెట్ యార్డ్ వద్ద ఫోటోలు తీస్తున్న ఫోటోగ్రాఫర్ ను కొట్టడం, కెమెరాకు సంబంధించి మెమొరీ కార్డుని లాక్కోవడం దారుణమన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దర్యాప్తు చేసి దాడులకు కారణమైన వారిని అరెస్ట్ చేయాలని కోరారు. జర్నలిస్టులరక్షణకోసం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఓ ప్రత్యేకమైన చట్టాన్ని రూపొం దించాలని కోరారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయడం వల్ల ఇలాంటి దాడుల ను నివారించవచ్చని సూచించారు. జర్న లిస్టులపై దాడులను ఆపకపోతే ఎలా ఉన్నారు. రోజుల్లో ఏపీడబ్ల్యూజేఎఫ్ తరఫున ఆందోళనలను తీవ్రతరం చేస్తామనివారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ కోశాధి కారి కృపానందరెడ్డి, చిత్తూరు నియోజక వర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ కేశవులు, బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శులు కుభేం ద్రన్, ప్రసాద్ కోశాధికారి నాగరాజు,ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నేతలు మంజునాథ్,మురళి దాము, సిఐ టియు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కట్టమంచి మైదా ఫ్యాక్టరీ రోడ్ అభివృద్ధి చేయాలి



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
చిత్తూరు జిల్లా కట్టమంచి నుంచి మైదా ఫ్యాక్ట రీ వరకు వెళ్ళు రోడ్డు పరిస్థితి మైదా ఫ్యాక్టరీ వద్ద అతి దారుణంగా ఉండడం వలన ప్రైవే ట్ స్కూల్స్ వాహనాలు, ఇతర వాహనాలకు అతి తీవ్ర మైన ఇబ్బందులు ఎదుర్కోవడం, జరుగుతుంది. భారీ వాహనాలు రాకపోకల ద్వారా అతి తీవ్రమైన గాలి కాలుష్యము ఏర్ప డి, అక్కడ ఉన్న చుట్టుపక్కల పరిసరాలు చిరు వ్యాపారులు గాలి కాలుష్యనికి గురికావడం వలన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కావున అధికారులు దయవుంచి ఈ రోడ్డు పరిస్థితిలను సరిచేయవల సిందిగా స్థానికప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రజా రంజక పాలన చంద్రబాబుకే సాధ్యం



**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
వరదయ్యపాలెంమండలం ఇందిరానగర్ గ్రామంలో ఓ ప్రయివేట్ కల్యాణమండపంలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్య క్రమంను ఘనంగానిర్వహించారు.టీడీపీ మండల అధ్యక్షులు పి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని వ్యాఖ్యానించారు. సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లిప్రజలకు ఏడాది సుపరిపాలన తొలిఅడుగు కరపత్రాలను పంపిణీచేస్తూ రాష్ట్రంలోనూ, నియోజ కవర్గం లోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు. అందుతున్న సంక్షేమం, జరుగు తున్న అభివృద్ధి పనుల పై ఆరా తీశారు.అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమనిఆయన అన్నారు. ఒకేసారి 4 వేల పెన్షన్ పెంచడం, ఉచి తంగా గ్యాస్ సిలిండర్లు, ఒకేసారి 67లక్షల మందికి 13 వేలు తల్లికివందనం ఇవ్వడం జరిగిం దన్నారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవపథకం అమలు అవు తుందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం జరిగిం దన్నారు. సత్యవేడు నియోజవర్గంలో విద్య, వైద్యం,ఉపాధి, నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని, వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజవర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తొండమనాడులో సీపీఐ నారాయణ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్**
భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ బుధవారం శ్రీకాళహస్తి మండలం తొండమనాడుకు వెళ్లారు. అక్కడ మోతుబరి రైతు బర్రె హేమభూషణ్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లారు. సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ఉన్న బర్రె హేమభూషణ్ రెడ్డి, బర్రె సుదర్శన్‌రెడ్డి కుమారులు బర్రె పార్థసారధిరెడ్డి, బర్రెలోకేష్‌రెడ్డితో కొద్దిసేపు ముచ్చటించా రు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయవాదులుగా ఉన్న వారిరువురిని అభినందించారు. శ్రీకాళహస్తి నుంచి ఢిల్లీ స్థాయికి ఎదగడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్న త స్థానాలకు చేరుకోవాలని నారాయణ వారిని ఆశీర్వదించారు. అనంతరం బర్రె హేమభూషణ్ రెడ్డి ఇంటిలోనే మధ్యాహ్న భోజనం చేశారు. శ్రీకాళహస్తి తాజా రాజకీయ పరిస్థితులపై కొద్ది సేపు చర్చించుకున్నారు. ఈయన వెంట సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి, నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ఉన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ధర్నా..



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
మండలంలోని అన్ని అంగన్వాడి పాఠశాలలను పనిచేస్తున్నటువంటి అంగన్వాడి వర్కర్స్ హెల్ప ర్స్ బుధవారం రోజు వీకోట లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తమ డిమాండ్లతో ధర్నాపా టిస్తూ నిరసన వ్యక్త పరిచినారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక మైన యాప్లను తొలగించి సింగిల్ డిజిట్ చేయాలని,మాకు కనీస వేతనం నెలకు 26 వేలరూపాయలు ఇవ్వాలని ప్రభుత్వా న్ని కోరినారు. ప్రభుత్వం తరపున మాకు ఇచ్చినటువంటి మొబైల్ ఫోన్లో కూడా సరిగ్గా పనిచేయలేక పోతున్నాయి, గ్రామా లలో ఇంకెవైసి ఫేషియల్‌లు ఐడి చేయ డానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నదని కావున వీటి అన్నింటిని తొలగించి ఒకే ఆపు పద్ధతిని ప్రవేశపెట్టాలని అలాగే ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్కూల్లో నే ఉండాల్సి వస్తున్నదని కావున మాకు పని గంటలు తగ్గించాలని ముక్తకంఠంతో కోరుతున్నామ ని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని గ్రామాల నుండి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
పలమనేరు నియోజకవర్గం, వీ.కోటమేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికులు బుధవారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించినారు. నిత్యం మురికి కాలువలు రోడ్లు వాడలో అన్ని శుభ్రపరసై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, రోగాల బారినపడకుండా ప్రజలను సంరక్షించడానికి మేము పంచాయతీ కార్మికులు నిరంత రంగా శ్రమిస్తున్న మా శ్రమనుగుర్తించి ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే మాకు రావాల్సిన బకాయిలను మాకు ఇవ్వాలని మాకు అందించాల్సిన, యూనిఫారాలు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ముక్తకంఠంగా కోరినారు. మా డిమాండ్లు నెరవేర్చని పక్షంలో మేము విధులకు గౌరవాజరవుతామని ముక్తకంఠంగా ప్రకటించినారు. కావున ప్రభు త్వం ఇకనైనా స్పందించి మా అవసరాలను తీర్చిమాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరినారు.


## 11న వైయస్.ఆర్.సి.పి పార్టీ విస్తృత సమావేశం

### మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
అన్నమయ్యజిల్లా పీలేరు ఈనెల11న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమావేశం, జరుగును మాజీఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులు గా పార్ల మెంట్సభ్యులు మిథున్ రెడ్డి,అన్నమయ్య జిల్లా పార్టీఅధ్యక్షులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి,ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని రాష్ట్ర కమిటీ సభ్యు లు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,నియోజకవర్గం అధ్యక్షులు, నియోజకవర్గం అనుబంధం విభాగాల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మాజీ సింగల్ విం డో అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పం చులు, వార్డు సభ్యులు, పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర విద్యార్థివిభాగం ప్రధానకార్యదర్శి చక్రధర్ సర్పంచులు హబీబ్ భాషా, లోకనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయండి




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధి కారి కేశవరెడ్డి కోరారు. బుధవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ నెల 10న ఉపాధ్యాయులు తల్లి దండ్రుల ఆత్మీయ సమావేశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసు కుంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రు లు, ఈ సమావేశంలో పాల్గొనాలన్నారు. ప్రతి పాఠశాలలో మెగాపేరెంట్ మీటింగ్ 2.0 జరు గుతుందన్నారు. మనపాఠశాల ఆవరణలో ఆనందం గాగడుపుతూ విద్యావికాసం వివిధ అంశా లతో వారి అభివృద్ధిని ఉపాధ్యాయులతో చర్చించడానికి ఇది మంచి అవకాశం, అని ప్రతి తల్లి దండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 09:**
మండలకేంద్రమైన చౌడేపల్లి శిరిడి సాయి బాబా ఆలయంలో ఈనెల 10న గురు పౌర్ణమి వేడు కలను, నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు రంగనాథ బాబు తెలిపారు. బాబా ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబ డునని ఆయన వివరించారు. ఉచిత అన్నదాన ప్రసాదం నిర్వహిస్తారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కాకడ హారతి పూజలలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## డీసీసీబీ ఛైర్మన్‌కు సన్మానం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 09:**
చిత్తూరు జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా ఎన్నికైన అమాస రాజశేఖర్ రెడ్డిని కుప్పం మున్సిపల్ కౌన్సిలర్లు జాకీర్, జిమ్ దాము, పార్టీ విస్తరణ కమిటీ సభ్యులు మంజునాథ్, మాజీ ఎంపిటిసి ఉమాపతి, మాజి వార్డ్ మెంబర్ నానులు ఆయనకు సన్మానించారు. కుప్పం పట్టణంలోని డీసీసీబీ బ్యాంకుకు ఛైర్మన్ విచ్చేశారు. ఈ సందర్భంగా అమాస రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ.. తనపై నమ్మకం ఉంచి ఛైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు కృతజ్ఞతలు తెలిపారు.

## భవిత సెంటర్‌లో దివ్యాంగ విద్యార్థులకు ఎడ్యుకేషనల్ మెటీరియల్స్ అందజేసిన

### ధాత్రి ఫౌండేషన్, హాజరైన ఎంఈఓ బాల సుందరం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 09:**
పలమనేరునియోజకవర్గం పలమనేరు పట్టణం భవితసెంటర్ లో దివ్యాంగవిద్యా ర్థులకు ఎడ్యుకేషన్ మెటీరియల్స్ ఆట వస్తువులు ఫ్రూట్స్,స్వీట్స్ అందజేశారు. మదనపల్లిపట్టణానికి చెందిన ధాత్రిఫౌండే షన్ ఫౌండర్ స్వాతిచక్రపాణి ఐఇఆర్పి ఎస్ మంగేశ్వరి మురళి.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల ఎడ్యు కేషన్ ఆఫీసర్ బాల సుందర్ ప్రత్యేక ప్రతి భావంతులు దివ్యాంగ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి దివ్యాంగుల పేద ప్రజల సేవా సంస్థ అధ్యక్షుడు రామానాయుడు ఉపాధ్యక్షుడు సుబ్బమ్మ కార్యదర్శి రమేష్ ఉప కార్యదర్శి భూలక్ష్మి కోశాధికారి హరికృష్ణ, ఈసీ మెంబర్స్ భాగ్యలక్ష్మి, దొరబాబు, కనకమ్మ, గోవిందు, వేణుగోపాల్, జావిద్, దివ్యాంగ విద్యార్థుల తల్లి దండ్రులు హాజరయ్యారు.

## ఇంటింటి సర్వే కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
రాష్ట్ర ముఖ్యమంత్రి,కుప్పంనియోజక వర్గశాసన సభ్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదే శాలతో, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ బాబు సూచనల మేరకు,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడి పి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు పర్యవేక్షణలో 10,11వార్డుల లోని 183,184,185 బూతుల పరిదిలో 11వ క్లస్టర్ఇంచార్జి కన్నన్, కోఇంచార్జి తిరుమగళ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కస్తూరి వేలు, యూనిట్ ఇంచార్జి మణి, నభి, బూత్ ఇంచార్జి ఉమ శంకర్, సుభాన్ బాబు,ప్రదీప్ పార్టీఅధ్యక్షులు భాస్కర్, సాయికుమార్, నాయకులు ఆర్ముగం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అన్నక్యాంటీన్‌కి భూమి పూజ

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 09:**
అన్నమయ్యజిల్లా పీలేరునియోజక వర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు నేడు అన్న క్యాంటీన్‌కు భూమి పూజ జరుగునని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి తెలిపారు.

### ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రభుత్వ వ్యక్తిగత కార్యదర్శి

## చంద్ర జన్మదిన వేడుకలు... తాళ్లూరి శివ

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 09:**



గంగాధరనెల్లూరు నియోజకవర్గ నియోజ కవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రభుత్వ వ్యక్తిగత కార్యదర్శి చంద్ర జన్మదిన వేడు కలు, చిత్తూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పాలసముద్రం మండలానికి చెందిన ప్రకృ తి షెల్టర్ చైర్మన్ తాళ్లూరి శివపిఏ చంద్రా ను శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అందరికీ కేక్ తినిపిం చారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండలం మహిళా టిడిపి నాయకురా లు ఇందిర మ్మ, శేఖర్ రాజు, అరుల్ నాదన్, పురుషోత్తం, పాల్గొన్నారు.

## శ్రీకోదండరామ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 09:**
పెరుమాళ్ళపల్లి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో రోజువారి జరిగే మండల అభిషేక పూజా కార్యక్రమంలో భాగంగా బుధవారం నాటి ఉభయ దాతలు తార్లబైలు గ్రామస్తులు తోకల మురళి రెడ్డి, ఎంపీటీసీ, బండి సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు మిట్టపల్లి నరసింహా రెడ్డి కుటుంబసభ్యులు బండి ఆనంద్ రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అందరూ కలిసి పూజా కార్యక్రమం చేయడం జరిగింది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143